# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 392 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 22-3 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

- వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్
- ఇంధనశక్తిలో స్వాలంబనకు నిదర్శనమన్న మోడీ

న్యూఢిల్లీ, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వాలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా -మిగతా 2 లో



## వాతావరణ కేంద్రం హెచ్చరిక

- పలు జిల్లాల్లో వడగళ్ల వానలు

హైదరాబాద్ మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్): తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు -మిగతా 2 లో



## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు

- మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలి
- నాబార్డ్ ఛైర్మన్‌ను కోరిన సీఎం రేవంత్
- కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలన్న నాబార్డ్ ఛైర్మన్

హైదరాబాద్ మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్): మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ ఛైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి -మిగతా 2 లో



## పదో తరగతి విద్యార్థులు షాక్..

- ఒక ప్రశ్నా పత్రానికి బదులు..మరో పశ్నా పత్రం
- రెండుగంటల సమయం వృథా
- విచారణకు ఆదేశించిన కలెక్టర్


హైదరాబాద్, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్): అధికారుల నిర్లక్ష్యంతో మెయిన్ పరీక్షల్లో కొన్నిసార్లు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈక్రమంలో పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఎగ్జామ్‌సెంటర్ పరీక్ష రాయటానికి కూర్చున్న విద్యార్థులకు ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రాన్ని ఇవ్వడంతో విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. -మిగతా 2 లో



## రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం

- హిందీ ఏ భాషకు వ్యతిరేకం కాదు
- తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మా లక్ష్యం
- కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్): రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై -మిగతా 2 లో



## తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్

సైబర్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వెల్లడి

హైదరాబాద్, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్): తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు. 2017 గేమింగ్ యాక్ట్ ప్రకారం -మిగతా 2 లో

## అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్



- ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాటతప్పిన రేవంత్
- రైతు రుణమాఫీలోనూ మోసాలు
- అందరికీ అందని రైతు భరోసా సాయం
- శాసన సభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్): రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారు ఒకటి చెప్తే ఇంకోటి చేస్తారని.. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి -మిగతా 2 లో

## నేడు కర్నూలు పర్యటనకు పవన్ కళ్యాణ్

భారీగా ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం

కర్నూలు, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ శనివారం రోజు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు.. కర్నూలు జిల్లా పర్యటనకు ఉదయం 9 గంటలకు ప్రారంభమై.. తిరిగి హైదరాబాద్‌కు చేరుకోవడంతో పవన్ కల్యాణ్ పర్యటన ముగియనుంది.. ఉదయం 9.05 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి ఉదయం 9.45 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకోనున్నారు. కర్నూలు ఎయిర్ పోర్ట్ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి పూడిచెర్ల చేరుకోనున్నారు





## జాతీయ గీతాన్ని అవమానపర్చిన నితీష్

క్షమాపణలు చెప్పాలని తేజస్వీ డిమాండ్

పాట్నా మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్): బీహార్ సీఎం నితీశ్ కుమార్ జాతీయ గీతాన్ని అగౌరపర్చారు. జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో పక్కనున్న వారితో మాట్లాడేందుకు ఆయన ప్రయత్నించారు. -మిగతా 2 లో

# రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం

(మొదటి తరువాయి)

ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు.

# అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

(మొదటి తరువాయి)

ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్‌ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరించలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడింది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూముని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్‌ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.

## తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్

(మొదటి తరువాయి)

తెలంగాణాలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్ అయింది.. మొత్తం 108 ఇల్లీగల్ యూఆర్‌ఎస్‌లను బ్లాక్ చేశాం.. చైనీస్ యూఆర్‌ఎల్‌లను ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ పంపుతున్నారు.. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైనా సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామన్నారు. వేరు వేరు ప్రాంతల నుంచి ఫేక్ జీపీఎస్ ద్వారా జీయో ఫెన్సింగ్ యాక్సెస్ జరుగుతుంది.. స్కిల్ గేమింగ్ అని చెప్పే మాటలు అబద్ధం.. గేమింగ్ ద్వారా నష్టపోయిన ఒక్క గెమింగ్ కంపెనీ లేదని పేర్కొన్నారు. అయితే, గేమింగ్ కంపెనీ ఏర్పాటు- చేసిన సాఫ్ట్ వేర్ వారు పన్నిన పన్నాగం మాత్రమే.. స్కిల్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలి అని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ సూచించారు. స్కిల్ గేమ్, నాన్ స్కిల్ గేమ్స్ తో సంబంధం లేదు.. ప్రతి గేమ్ వలన నష్టాలు ఉన్నాయి.. స్కిల్ గేమ్స్, నాన్ స్కిల్ గేమ్స్ పైనా లీగల్ అభిప్రాయాలు తీసుకుని ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. భారత చట్టాల ప్రకారం ఇన్‌ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## నేడు కర్నూలు పర్యటనకు పవన్ కళ్యాణ్

(మొదటి తరువాయి)

పవన్.. పూడిచెర్లలో ఫారంపాండ్స్ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఓర్వకల్లు మండలం పూడిచర్లలో రైతు సూర రాజన్న పొలంలో ఫారం పాండ్‌కు భూమి పూజ చేయనున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు కలెక్టర్. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు-, భద్రత గురించి ఎస్పీతో చర్చించారు. సుమారు సభకు 4వేల మంది వరకు హాజరు కానున్నారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, పూడిచర్లలో ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత కర్నూలు ఎయిర్ పోర్టు చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లనున్నారు.

## జాతీయ గీతాన్ని అవమానపర్చిన నితీష్

(మొదటి తరువాయి)



అలాగే సైగలు చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో సీఎం నితీశ్ కుమార్ తీరుపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మండిపడ్డారు. జాతీయ గీతాన్ని ఆయన అగౌరపర్చడంపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'బీహార్ సీఎం నితీశ్ కుమార్ నిన్న జాతీయ గీతాన్ని అగౌరవపరిచారు. 'బీహారీ'గా నేను సిగ్గుపడుతున్నా. ఈ సంఘటన చాలా దురదృష్టకరం. సీఎం నితీశ్ కుమార్ పదవీ విరమణ చేయాలి' అని మీడియాతో అన్నారు. కాగా, బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ నాయకురాలు రబ్రీ దేవి కూడా ఈ సంఘటనపై స్పందించారు. 'ఆయన (బీహార్ సీఎం నితీశ్ కుమార్) మానసిక స్థితి సరిగా లేదు. ఆయన మనసు పని చేయకపోతే తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అని అన్నారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ఆరోగ్య, మానసిక పరిస్థితిపై ఆర్జేడీ ఎంపీ మిశా భారతి పలు అనుమానాలు వ్యక్తం చేశారు. రోజూ మహిళలను, పిల్లలను ఆయన అవమానిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీహార్ ఎవరి చేతుల్లో ఉన్నదో అన్నది ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆలోచించాలని సూచించారు.

## బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

(మొదటి తరువాయి)

ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్షం.

## వాతావరణ కేంద్రం హెచ్చరిక

(మొదటి తరువాయి)

గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు- క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలారాలాయి. సిద్ధిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

(మొదటి తరువాయి)

రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు షాక్..

(మొదటి తరువాయి)

మంచిర్యాల జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చుకున్నారు. పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యాయి. అక్కడి ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు. ఏంటిది అంటూ ఒకింత భయాందోళనకు గురయ్యారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్‌ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాన్ని గుర్తించి చెప్పడంతో అధికారులు హైరానా పడ్డారు. హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు. అయితే ప్రశ్నాపత్రం తారుమారైన విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. దీంతో ప్రశ్నాపత్రాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం, పరీక్ష ఆలస్యంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా డీఈవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## తెలుగు పంచాంగం 22/3/2025 శనివారం



మార్చి 22, 2025, శనివారం నాడు తెలుగు పంచాంగం వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

సూర్యోదయం: ఉదయం 6:22
సూర్యాస్తమయం: సాయంత్రం 6:23
తిథి:
కృష్ణ పక్ష అష్టమి: మార్చి 22 ఉదయం 4:24 నుండి మార్చి 23 ఉదయం 5:23 వరకు
నక్షత్రం:
మూల: మార్చి 22 ఉదయం 1:45 నుండి మార్చి 23 ఉదయం 3:23 వరకు
అశుభ సమయాలు (దోష కాలాలు):
రాహుకాలం: ఉదయం 9:22 నుండి 10:52 వరకు
యమగండం: మధ్యాహ్నం 1:53 నుండి 3:23 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 7:58 నుండి 8:46 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 1:21 నుండి 3:01 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు):
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:47 వరకు
మృతకాలం: రాత్రి 8:37 నుండి 10:20 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:45 నుండి 5:33 వరకు




# ఆర్యవైశ్యుల అండగా ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి

**- శ్రీశైలం**



ఎల్బీనగర్,మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్ ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గా చందూరు మండలం చామలపల్లి గ్రామానికి చెందిన తేలుకుంట్ల శ్రీశైలం గుప్త ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి సరూర్ నగర్ లోని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ గుప్త చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకోవడం జరిగింది. మరియు ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా దాచేపల్లి. శీనయ్య గుప్త కు కూడా నియామక పత్రము అందజేశారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్యవైశ్యులు ఆపదలో ఉంటే ఆదుకోవడం ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి ఎప్పుడు ముందు ఉంటుంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు నాగరాజు గుప్త ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి మీడియా కమిటీ చైర్మన్ ఆలంపల్లి ఉదయ్ కుమార్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శీలా. రోజా రమణి తదితరులు పాల్గొన్నారు

# సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు

**-సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి**





**కడ్తాల్, మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి అన్నారు. తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఎంబీఏ గార్డెన్లో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వంశీ చంద్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహా, మండల పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్ బిక్య నాయక్, రామచంద్రి, మల్లేష్ గౌడ్, యాదగిరి రెడ్డి, జవిద్, రామకృష్ణ, హిర సింగ్, అశోక్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# “రైతు సంక్షేమానికి కొత్త దిశా నిర్దేశం

- తెలంగాణ ప్రభుత్వ విప్లవాత్మక కార్యాచరణ”
- ఆదర్శ రైతు వ్యవస్థ ఏర్పాటుకు వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ కసరత్తు
- ముఖ్యమంత్రికి వినతి పత్రం అందచేసిన రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్, సభ్యులు



**హైదరాబాద్, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసేందుకు సమగ్ర వ్యవసాయ విధానాలను అమలు చేయడానికి చర్యలు వేగవంతం చేసింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో, రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు ఆదర్శ రైతు వ్యవస్థను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా, గ్రామీణ సాగునీటి పర్యవేక్షణ కోసం నీటి సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచనలో ఉంది. దీనివల్ల సాగునీటి వినియోగం సక్రమంగా ఉండడంతోపాటు, నీటి వృథా తగ్గి వ్యవసాయ ఉత్పత్తి పెరిగే అవకాశముంది. ఈ ప్రతిపాదనను తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి నేతృత్వంలో, కమిషన్ సభ్యులు కె.వి.ఎన్. రెడ్డి, సునీల్ కుమార్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకుని ప్రస్తావించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అందుబాటులో ఉండేలా, మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరిచేలా, వ్యవసాయ ఉత్పత్తికి మద్దతు ధర కల్పించేలా కొత్త విధానాలను రూపొందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు పంటల భద్రత, సాగు రహదారులు, నీటి పారుదల ప్రాజెక్టుల సమగ్ర అభివృద్ధి అంశాలను కేంద్రంగా ఉంచుకుని కార్యాచరణ రూపొందనుంది.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**- పరీక్ష సెంటర్ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు, 144 సెక్షన్ అమలు**






**ఆమనగల్లు, మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఆమనగల్లు మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఈ రెండు సెంటర్లలో 537 మంది విద్యార్థులు పరీక్షలు సజావుగా రాశారు. మండల విద్యాధికారి పగిడిపాల పాండు ఈ సమాచారాన్ని తెలియజేసారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేయడం విశేషం.

# దక్షణాది రాష్ట్రాల జె.ఏ.సి సమావేశానికి బి.ఆర్.ఎస్ బృందం

**-కె.టి.ఆర్.తో కలసి సమావేశంలో పాల్గొననున్న సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**



**వనపర్తి మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన కేంద్రప్రభుత్వం ఏకపక్షంగా చేస్తూ దక్షణాది రాష్ట్రాలకు నష్టం చేయాలని చూడడాన్ని నిరసిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ రేపు నిర్వహిస్తున్న దక్షణాది రాష్ట్రాల జె.ఏ.సి సమావేశానికి బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కె.టి.ఆర్ తో కలసి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శంషాబాద్ విమానాశ్రయం నుండి చెన్నయ్ బయలుదేరి వెళ్ళారు.తదనంతరం మాజీ గవర్నర్ నరసింహన్ తో నిరంజన్ రెడ్డి భేటీ అవుతున్నట్లు సమాచారం

# సేవ చేయడంలో పరమానందం ఉంది..

-ప్రతీ ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి..
-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి
-శ్రీనివాస్ చారి ప్రతీ సంవత్సరం సేవ చేయడం అభినందనలు..
-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య




**షాద్ నగర్, మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బిజెపి నాయకులు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో ఈరోజు షాద్ నగర్ పట్టణం పోచమ్మ దేవాలయం దగ్గర చలివేద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వ హిందు పరిషత్ రాష్ట్ర నాయకులు బండారు రమేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య గార్లు పాల్గొన్నారు. వారితో పాటు ప్యాట అశోక్,వంశీ కృష్ణ,మల్చలం మురళి,మోటే శ్రీనివాస్,హరి భూషణ్ పటేల్,జె నర్సింహా,మల్చలం రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి నాయకుడు శ్రీనివాస్ చారి ప్రతీ సంవత్సరం వేసవి కాలంలో మంచి నీటి వితరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. సేవ చేయడం లో పరమానందం ఉంటుందని,ప్రతీ ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. యువకునిగా శ్రీనివాస చారి ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో అభినందనీయమని,యువత అందరూ ఏదో ఒక రూపంలో సేవ చేయడం అలవర్చుకోవాలని అన్నారు. స్వామి వివేకానంద నందుడు అన్నట్టుగా మానవ సేవయే మాధవ సేవ అని,ఇలాంటి స్వార్థం లేకుండా అభాగ్యులకు అనాధలకు అదేవిదంగా సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి ఏ రూపంలో సహాయం చేసిన ఎంతో గొప్పదని అన్నారు. ఈ సందర్బంగా అందే బాబయ్య మాట్లాడుతూ శ్రీనివాస చారి ప్రతీ సంవత్సరం నీటి వితరణ చేయడాన్ని అభినందించారు. ఎన్నో గ్రామాల నుండి వచ్చే ప్రజలు నీటి కోసం ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో వాటిని అధిగమించాలని వారు సేవ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగలి రమేష్,బోయ కుర్మయ్య,వివేక్,గట్టొజీ విజయ్ అదేవిదంగా కాలనీ వాసులు నారాయణ , రవీందర్ రామకృష్ణ, శ్రీకాంత్,రాజు,కిరణ్,హరీష్ , ,సంఘమేష్, భాస్కర్,ఎన్న రెడ్డి,రాఘవేందర్ మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# ఘనంగా అంతర్జాతీయ అరణ్య దినోత్సవం 2025







**హైదరాబాద్, మార్చి 21,(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ మరియు వికాస్ భారతీ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా అంతర్జాతీయ అరణ్య దినోత్సవం 2025 ను ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళల కోసం, నాంపల్లి, హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది థీమ్ "అరణ్యాలు మరియు ఆహారం" గా ఉంది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల యూనిట్ 1,2,3,4 I ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించబడింది, దీని ద్వారా అరణ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, మరియు ఆహార భద్రతలో అడవుల ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి గౌరవ ముఖ్య అతిథిగా హాజరై, అరణ్య సంరక్షణపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, "మన భవిష్యత్తు కోసం అడవులను కాపాడుకోవడం అత్యవసరం. అడవులు లేకపోతే మన జీవన విధానం ప్రాణాపాయ స్థితిలో పడుతుంది. అందువల్ల ప్రతి



ఒక్కరూ అరణ్య సంరక్షణ పట్ల బాధ్యతగా వ్యవహరించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్నవారు: ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ, ప్రిన్సిపల్, ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళల కోసం డా.లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, జాతీయ సలహాదారు, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి - గ్రీన్ అంబాసిడర్, తెలంగాణ రాష్ట్రం తి.రామచంద్ర రెడ్డి, అమెరికా నుంచి విచ్చేసిన ప్రముఖ పరమార్థి డా. ఊహా ముల్పురు, ఎంబిబిఎస్ ఎండి, పీడియాట్రిక్స్ ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, మరియు ఇతర ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని "సేవ్ ఫారెస్ట్ - సేవ్ సోయిల్," "సేవ్ వాటర్ - సేవ్ ఎనర్జీ," "గ్రీనర్ వరల్డ్ - క్లీనర్ వరల్డ్ - బెటర్ వరల్డ్" అనే నినాదాలతో అవగాహన కల్పించారు.

**అడవులను కాపాడుదాం-భవిష్యత్తును రక్షిద్దాం**
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు డా.రాజనారాయణ ముదిరాజ్, వికాస్ భారతీ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ రామ్ గోపాల్ రెడ్డి, కార్యదర్శి శ్రీమతి ఎట్ట ఉదయశ్రీ, మరియు ట్రస్టీ శ్రీ ప్రమోద్ కె. సనా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా "మన భవిష్యత్తు తరాల కోసం పచ్చదనాన్ని ప్రోత్సహిద్దాం, ప్రకృతిని కాపాడుకుందాం" అంటూ ప్రతి ఒక్కరూ గ్రీన్ ఇండియా కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# మాడుగులలో వైద్య రంగానికి కొత్త ఒరవడి

**- 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మంజూరు!**



**మాడుగుల, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల కేంద్రం ఇప్పుడు ఎంతో కాలం నాటి కలను సాకారం చేసేందుకు సిద్ధమవుతోంది. 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ త్వరలో ప్రారంభమవుతోంది. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ఇది కీలకమైన ఆరంభం అని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నాయకత్వంలో ఈ ప్రాజెక్ట్ త్వరలో భూమి పూజ జరగనుందని. ఈ ఆసుపత్రి నిర్మాణంతో ప్రజల ఆరోగ్యం పట్ల మరింత అంకితభావంతో పెద్ద పల్లె నుంచి చిన్న పల్లె వరకు ఆరోగ్య సేవలు చేరువ కానున్నాయి అని కేఎన్ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా, అన్నారు.మాడుగుల ప్రాంతానికి ఇది ఒక ఆత్మనివేదన. ఇన్ని సంవత్సరాలుగా పట్టించుకోని సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించడం సమర్థ నాయకత్వానికి నిదర్శనం. పేదల ఆరోగ్యానికి ఇది ఒక నూతన ఆరంభం. దీన్ని సాధించడంలో మేము ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలుపుతాము" అని చెప్పారు. అంతేకాకుండా, ఈ ప్రాజెక్ట్ మంజూరులో కీలక పాత్ర పోషించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని ఆయన అన్నారు.

# ఒకటే దేశం ఒకటే ఎన్నికలు రావాలి..





-స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్...
-యువతతో సంతకాల సేకరణ..

**కల్వకుర్తి, మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఒకటే దేశం ఒకటే ఎన్నికలు రావాలి అని యువత రాజకీయాల్లోకి రావాలి అని స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ ఒకటే దేశం ఒకటే ఎన్నికల వలన దేశాభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధికి రుణాలు అందే అవకాశం వొస్తుంది అని ముఖ్యంగా ఒక్కోసారి ఒక్కో రాష్ట్ర ఎన్నికల వలన 800రోజులు ఎన్నికలకే వృధా అవుతున్నాయి అని ఒకే సారి ఎన్నికల వలన ఓటు శాతం పెరుగుతుంది అని ఉచిత హామీలు ఉండకుండా ప్రజల్లో నిజమైన నాయకుడిని ఎంచుకునే అవకాశం ఉంటుంది అని,ఓటుకు నోటు అనే వ్యవస్థ తొలిగిపోతుంది అని శివ కుమార్ వివరించారు. ఒకటే సారి ఎన్నికల కొసం యువత నడుంబిగించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో చాలా మంది యువత సంతకాలు చేసి వారి సంగిభావం తెలిపారు. కార్యక్రమంలో బృందం సభ్యులు లక్ష్మి నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...

-పాల్గొన్న మీనగ గోపి ఉప్పు సత్యనారాయణ, పరమేశ్వరి, తీగల సత్య, ...



**హైదరాబాద్, మార్చ్ 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సావిత్రిభాయ్ పూలె ఫౌండేషన్ హైదరాబాద్ దోమల గూడ సావత్రి బాయి పూలే కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షులు మినగ గోపి, సీఈఓ పరమేశ్వరి, సలహా దారు ఉప్పు సత్యనారాయణ, ఉపాధ్యక్షురాలు నవిత రాణి, నేషనల్ ఎన్ జి ఓ ఎస్ ఫెడరేషన్ కో ఆర్డినేటర్ సత్య తీగల, గాయని, గాయకులు రాచపల్లి శైలజ, రాచపల్లి శ్రీనివాస్, లతా, స్వప్న, పార్వతి, విక్టోరియా, స్వరూప, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఉపాధ్యక్షురాలు నవిత రాణి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**- రాణా ప్రతాప్ రెడ్డి**

**చెన్నారావుపేట మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన గోల్కొండ పద్మ - క్రీ:శే శ్రీనివాస్ కుమార్తె స్పందన-వేణు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిబిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, నియోజకవర్గ నాయకులు మనీష్ గౌడ్, బి జె వై యం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, బి జె వై యం మండల అధ్యక్షులు కొనుకటి నవీన్, కాటి హరీష్, సాంబరాజు,కోరే రాకేష్,భక్కతట్ల రవీందర్, పడిదం హరికృష్ణ,బానోత్ నరేష్, లవుడ్య రాజు,సంతోష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు...

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# బీసీల రిజర్వేషన్ల పెంపు కాంగ్రెస్ వల్లే సాధ్యం


**– మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్**



**కల్వకుర్తి, మార్చి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలోని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు 42 శాతంఇవ్వడం, ఎస్సీ వర్గీకరణ చేయడం చాలా గొప్ప విషయమని ఇది అందరు చేసే పని కాదని, ఇది కేవలం మన ప్రాంతానికి చెందిన మన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లే సాధ్యమైందన్నారు,ఒక పట్టుదలతో చట్టబద్ధత తీసుకొచ్చినటువంటి ఏకైక వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు, ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్న పోరాటాలు చేస్తున్న గత ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదని,పట్టీ పట్టనట్టుగా చూస్తూ కూర్చున్నారే తప్ప ఎలాంటి కులగణన చేయలేదని ఎలాంటి వర్గీకరణ చేయలేదని ఎవరి వల్ల సాధ్యం కాలేని పనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లే సాధ్యమైందని అన్నారు, గత ప్రభుత్వం పదేళ్లు పరిపాలించింది ప్రజలకు చేసింది ఏమీ లేదని కులగణన పేరుతో మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ కులగణన జరిగిందని అని అన్నారు కానీ కెసిఆర్ గారు ఏమంటున్నావు కులగణన కరెక్ట్ గా జరగలేదని అంటున్నావ్ మి పాలనలో ఏం జరిగింది అంటూ విమర్శించారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, గోపాల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**– జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



**రాజేందర్ నగర్, మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాజేందర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి చర్యలు తీసుకున్నారు. శుక్రవారం ఆకస్మిక తనిఖీ సందర్భంగా పరీక్ష నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. వేసవి కాలం దృష్ట్యా విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేస్తూ, మెయిన్ గేట్ వద్ద విద్యార్థులను వేరుగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలనే ఆదేశాలు ఇచ్చారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్‌తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ చర్యలు పరీక్షా కేంద్రంలో ప్రశాంత వాతావరణం కాపాడడానికి సహాయపడుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల హక్కుల కోసం పిడిఎస్యు విద్యార్థి సంఘం నిరసన




**హైదరాబాద్, మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్ లో పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అసెంబ్లీ ముట్టడి జరగడం గమనార్హం. విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.5 శాతం నిధులు కేటాయించడం నిరసిస్తూ, ఈ సంఘం సభ్యులు అసెంబ్లీ వద్ద ఆందోళన చేపట్టారు. విద్యా రంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని, స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ పాల్గొన్నారు. పోలీసులు ఆయన్ని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం జరిగినది. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. కానీ ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం 7.5 శాతం మాత్రమే కేటాయించడం విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వానికి ఉన్న అసలు ప్రాధాన్యతను చూపిస్తోంది. విద్యా రంగంలో సమస్యలు పరిష్కరించకపోతే, పిడిఎస్యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం," అని స్పష్టం చేశారు.

# భవిష్యత్ మార్గదర్శకంగా గద్వాల్

**–డోర్నకల్ రైల్వే ప్రాజెక్ట్**

**– జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**



**కల్వకుర్తి, మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
"గద్వాల్–డోర్నకల్ రైల్వే ప్రాజెక్ట్ విజయవంతమైన భూ సర్వే ద్వారా అభివృద్ధి పథంలో ముందడుగు వేయడం గర్వకారణం. ఈ ప్రాజెక్ట్ కోసం కేంద్ర రైల్వే శాఖ 5,330 కోట్ల అంచనా బడ్జెట్‌ను ప్రకటించడం ద్వారా ప్రాంతీయ ప్రజల ప్రయాణ సౌకర్యానికి కొత్త దిశా నిర్దేశం అవుతుంది," అని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. "రైల్వే మార్గం పొడవు 296 కి.మీ. గద్వాల్, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, దేవరకొండ, సూర్యాపేట మీదుగా డోర్నకల్ చేరుకుంటుంది. దీని వల్ల ఢిల్లీ నుంచి సౌత్ ఇండియాలోని ముఖ్యమైన పట్టణాలకు కనెక్టివిటీ మెరుగవుతుందని, ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ సాధనకు కీలకమైన సహకారాన్ని అందించిన మన ప్రధాని నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే మా ప్రాంతీయ ప్రజలకు ఆర్థిక, సామాజిక రంగాల్లో కొత్త అవకాశాలు లభిస్తాయని ఆశిస్తున్నాను. ఇది మా ప్రాంత అభివృద్ధికి ఒక చారిత్రక చిహ్నంగా నిలుస్తుంది. ప్రాజెక్ట్ సాధన కోసం పాటుపడతాను. ఇలాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు నీతి, అంకితభావంతో దేశ ప్రజల కోసం కృషి చేయడం నా ధ్యేయం," అని తల్లోజు ఆచారి పేర్కొన్నారు.

# సర్వమత సామరస్యానికి తెలంగాణ ప్రతీక

**-మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**-బీఆర్ఎస్ నాయకులు బుగ్గకృష్ణ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు**



**ఫరూఖ్ నగర్, మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బుగ్గకృష్ణ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో మాత విద్వేషాలకు తావులేకుండా హిందూ, ముస్లింలు కలిసిమెలిసి ఉంటున్నారని, తెలంగాణ రాష్ట్రం సర్వమత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం అన్ని మతాల పండుగలను నిర్వహించే గొప్ప సంస్కృతిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తీసుకొచ్చారని కొనియాడారు. కులమతాలకు అతీతంగా గ్రామాల్లో రంజాన్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ నాయకులు బుగ్గకృష్ణ ను మాజీ ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# 3 తులాల బంగారం,40 తులాల వెండి చోరీ


**కల్వకుర్తి, మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**



కల్వకుర్తి పట్టణంలోని,తిలక్ నగర్ కాలనీకి చెందిన ఓ ఇంట్లో చోరీ జరిగింది.దొంగలు బంగారు ఆభరణాలను అపహరించారు. కల్వకుర్తి ఎస్సై మాధవ రెడ్డి తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.పట్టణంలోని తిలక్ నగర్ కాలానికి చెందిన శ్రీను 20 వ తేదీ ఉదయం 10.30 గంటల సమయంలో బంధువుల పెళ్లికి వెళ్లారని,తిరిగి 21 వ తేదీ ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటం,బీరువా తెరిచి ఉండటం చూసి,అందులో బంగారు వస్తువులు చూడగా, మూడు తులాల బంగారం ఆభరణాలను,40 తులాల వెండి ఆభరణాలు,కొంత మేరకు నగదు కనిపించకపోవడం తో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా,దొంగతనం చేసినట్లు పోలీసులు గుర్తించారు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# వైభవంగా శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

**– పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**తలకొండపల్లి, మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తలకొండపల్లి మండల పరిధిలోని చీపు నంతల గ్రామంలో శుక్రవారం శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ విశేష సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, స్వామి వారి ఆశీస్సులు ప్రజల మీద ఎల్లప్పుడూ వుండాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖశాంతులతో జీవించడానికి స్వామి వారిని ప్రార్థిస్తూ, తన ఆశయాలను పంచుకున్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్, నెర్వతం రెడ్డి, బాల కుమార్ గౌడ్, నరసింహారెడ్డి కలిసి జైపాల్ యాదవ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డి, గంప శీను, సేటు తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించిన ఏఐటీయుసి కార్యదర్శి మారేడు శివశంకర్

**కల్వకుర్తి,మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో మార్చి 28 న జరుగు చలో ఢిల్లీ వాల్ పోస్టర్స్ ను ఏఐటీయుసి కార్యదర్శి మారేడు శివశంకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 10 కోట్లకు పైగా నిర్మాణ రంగ కార్మికులు పనిచేస్తున్నారు అని కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావడానికి పార్లమెంటు ముందు పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.దేశవ్యాప్తంగా ఉన్న 36 వేల కోట్ల ఇతర కార్మికుల సంక్షేమానికి మళ్లించేందుకు చేస్తున్న కుట్రను తిప్పికొట్టాలని అన్నారు.మార్చి 28న కార్మికులు పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా నాయకులు పుల్జాల పరుశురాములు,నాయకులు నేరటి రాజు,ఎ నుపోతుల రామచంద్రయ్య,హమీద్,శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జడ్జి ఇంట్లో నోట్ల కట్ల ఉదంతంపై ప్రాథమిక విచారణ పూర్తి



**హైదరాబాద్:మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్ల ఉదంతంపై ప్రాథమిక విచారణ పూర్తి అయింది. జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో ఘటనపై విచారణ చేపట్టారు. అందుకు సంబంధించిన రిపోర్టును కొలీజీయంకు అందజేశారు. సదరు జడ్జిపై ఆరోపణలు రుజువైతే..కఠిన చర్యలు ఉంటాయని న్యాయ నిపుణులు చెప్పుతున్నారు. ఇంతకుముందుకు జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ కోర్టుకు బదిలీ చేస్తూ కోలిజియం చీఫ్ సంజీవ్ ఖన్నా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే హెూలీ సందర్భంగా వేడుకలు జరుపుకోవడానికి కుటుంబసభ్యులతో కలిసి సదరు జడ్జి సొంతూరుకు వెళ్లారు. ఆ సమయంలో ఆయన అధికారిక బంగ్లాల్లో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన అధికారులు..ఫైర్ సిబ్బందికి సమాచారమిచ్చారు. మంటలను అదుపు చేసే క్రమంలో ఇంట్లోకి ప్రవేశించిన సిబ్బందికి..ఓ గదిలో భారీ మొత్తంలో నిల్వ ఉంచిన కరెన్సీ నోట్లు గుట్టలుగా కన్పించడంతో..ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

## బెట్టింగ్ యాప్ కేసులో శ్యామలకు ఊరట..



**మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)-హైదరాబాద్**
బెట్టింగ్ యాప్ వ్యవహారంలో తెలంగాణ పోలీసులు పలువురు సెలబ్రిటీలు, సినీ తారలకు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పలువురు విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో నోటీసులు అందుకున్న యాంకర్, నటి శ్యామల తాజాగా హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన వ్యవహారంలో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేసేలా ఆదేశించాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు శ్యామల. ఈ పిటిషన్ పై తాజాగా హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. శ్యామలను అరెస్టు చేయొద్దంటూ పోలీసులకు ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఈ వ్యవహారంలో పోలీసుల విచారణకు సహకరించాలని యాంకర్ శ్యామలకు సూచించింది. సోమవారం నుంచి ఈ కేసులో పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ విషయంలో పోలీసులు నోటీసులు ఇచ్చి విచారించొచ్చని సూచించింది. ఇక ఈ బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో సినీ తారలు రానా, విజయ్ దేవరకొండలకు కూడా పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే వారి కేవలం స్కిల్ బేస్డ్ యాప్స్ కు మాత్రమే ప్రచారం చేశారంటూ వారి పీఆర్ టీమ్స్ ఇప్పటికే ప్రకటనలు జారీ చేశాయి.

## గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం



**వెల్దండ,మార్చి 21 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: వెల్దండ మండల కేంద్రంలోని రాఘయిపల్లి గ్రామం దగ్గర జాతీయ రహదారిపై సుమారు నిన్న రాత్రి ఒక గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో గుర్తు తెలియని మహిళ మరణించింది ఆమె వయసు 55-60 మధ్య వయసు వంకాయ కలర్ రంగు గల నైటీ ధరించింది చూచుటకు మతిస్థిమితం సరిగ్గా లేక భిక్షాటన చేస్తూ తిరుగుతున్నట్లు కనబడుతున్నది ఇట్టి మహిళలను ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ఈ కింది ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు ఎస్సై వెల్దండ 8712657756. ps వెల్దండ 87 1266 1808. సీఐ వెల్దండ 87126 57755 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించగలరు అని ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

# సమయానికి ముందే పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలి





**-జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**




**వనపర్తి,మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షలు ప్రారంభమయ్యే సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విద్యార్థులకు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం ఉదయం 9.30 నుండి వనపర్తి జిల్లాలోని 36 కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కలక్టర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పోలీస్ బందోబస్తు, ప్రాథమిక తాత్కాలిక వైద్య కేంద్రం, విద్యార్థులకు తాగు నీరు వంటి మౌలిక ఏర్పాట్లను పరిశీలించారు.ప్రశ్నా పత్రాలు తెరిచే సూపరింటెండెంట్ హాల్లో సి.సి. కెమెరా ఏర్పాటు చేశారా లేదా అని పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్ లతో సహా పరీక్ష కేంద్రంలో ఏ ఒక్కరికీ సెల్ ఫోన్ లోపలికి తీసుకువచ్చే అనుమతి లేదని చెప్పారు. ఎవరైనా సరే సెల్ ఫోన్ పరీక్ష కేంద్రం బయటనే ఉంచి రావాల్సి ఉంటుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో 36 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 6853 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా మొదటి రోజు 6842 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 11మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి తెలిపారు. డి. ఈ. ఒ మొహమ్మద్ అబ్దుల్ గని, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి కలక్టర్ వెంట ఉన్నారు.

## అధికారం లో లేకపోయినా ప్రజల గుండెల్లో స్థానం

**-సిపిఐ జిల్లా కార్యదర్శివిజయ రాములు**



**వనపర్తి,మార్చి 21( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సిపిఐ దేశంలో, రాష్ట్రంలో అధికారంలో లేకున్నా ప్రజల గుండెల్లో స్థానం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు అన్నారు. శుక్రవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,దేశంలో పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26, 2024 నాటికి 100వ సంవత్సరంలోకి అడిగి పెట్టిందన్నారు. దేశంలో వందేళ్ళ చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. స్వాతంత్రం కోసం, తెలంగాణ ప్రజలను నిజాం నుంచి విముక్తి కోసం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. కార్మిక కర్షక పీడిత ప్రజల గొంతుకగా చట్టసభల్లో బయట పోరాడుతుందన్నారు. పోరాటాల ఫలితంగా దేశంలో పేదలకు ప్రభుత్వ భూమి పంపిణీ, నివేశన స్థలాలు, రైతులకు రుణమాఫీ, పించన్లు, తదితర ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు. సిపిఐ బలపడితేనే పేదలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. పట్టణం గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా వందేళ్ళ పోరాట చరిత్రను స్మరించుకొని, భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. శత జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీలో సిపిఐ పక్ష నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ హాజరవుతున్నారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు జిల్లా కార్మిక సభ్యులు కళావతమ్మ , శ్రీరామ్,రమేష్, గోపాలకృష్ణ, నేతలు పృథ్వినాదం, వంశీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండలో వర్గీకరణ బిల్లు, బీసీ బిల్లు ప్రవేశం పై సంబరాలు

**- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**



**వెల్దండ,మార్చి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు మరియు బీసీ బిల్లు ప్రవేశపెట్టినందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ, “కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. వర్గీకరణ బిల్లు, బీసీ బిల్లు ప్రవేశపెట్టడం ప్రజా సంక్షేమానికి మైలురాయిగా నిలుస్తుంది,” అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత రెడ్డి, సిమ్ముల తిరుపతిరెడ్డి, ఎర్ర శీను, నాగర్ కర్నూల్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, హమీద్, తక్కెళ్ళపల్లి శేఖర్, కాషారపు వెంకటయ్య, భయ్యా మల్లయ్య, కడారి శీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెండింగ్ లో ఉన్న పీఎం విశ్వకర్మ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**-పి ఎం విశ్వకర్మ కు ఎంపికై శిక్షణ తీసుకున్న లబ్ధిదారుల అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి**



**వనపర్తి, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో పెండింగ్ లో ఉన్న పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వివిధ కులవృత్తులకు సంబంధించి పీఎం విశ్వకర్మ కింద ఎంపికై శిక్షణ తీసుకున్న లబ్ధిదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం వారికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ పథకాన్ని వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల వారికి శిక్షణ ఇచ్చిన సింక్రోస్ సర్వ్ ఏజెన్సీకి కలెక్టర్ అభినందనలు తెలిపారు. శిక్షణ తీసుకున్న వారంతా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. జిల్లాలోని అన్ని మండలాల్లో, మున్సిపాలిటీల్లో, పెండింగ్ లో ఉన్న పీఎం విశ్వకర్మ అప్లికేషన్లను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ధ్రువపత్రాలు అందుకున్న వారిలో 37 మంది కుమ్మరి చేతి వృత్తుల వారు, 33 మంది శిల్పి శిక్షణ పొందిన వారు, మరికొందరు ఇతర చేతివృత్తుల్లో శిక్షణ పొందిన వారు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎమ్ఈ ఏడి శివరాం ప్రసాద్ జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభిని, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ను శాలువాతో సన్మానించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఎం ఎస్ ఎం ఈ ఎడి శివరాం ప్రసాద్, పరిశ్రమల శాఖ జీఎం జ్యోతి, బిజీ సంక్షేమ అధికారి ఇందిరా, పరిశ్రమల శాఖ అధికారి నాగేష్, ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే, అసిస్టెంట్ ఎల్ డి ఎం సాయి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.